# కార్యకర్తల కుటుంబాలకు అండగా..

◆ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

◆ బీఆర్ఎస్ కార్యకర్తకు బీమా చెక్కు పంపిణీ



వ్యాపారులతో కలిసి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల, అక్టోబర్ 3: కార్యకర్తల కుటుంబాలకు అండగా బీఆర్ఎస్ ఉంటుందని ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండలంలోని బలిగేర గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త సునంద రోడ్డుప్రమాదంలో మృతిచెందాడు. బీఆర్ఎస్ సభ్యత్వంలో భాగంగా ప్రమాదంలో చనిపోయిన ఆయన కుటుంబానికి పార్టీ నుంచి మంజూరైన రూ.2లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌లో శాశ్వత సభ్యత్వం తీసుకున్న కుటుంబాలకు ప్రమాదం జరిగితే వారికి పార్టీ అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వం అందించే సాయాన్ని బాధిత కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యకర్త చనిపోతే వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల పాలు కాకుడదనే ఉద్దేశంతో పార్టీ వారికి ఇన్సూరెన్స్ చేసి వారి కుటుంబాలకు అండగా ఉంటుందని చెప్పారు. పార్టీకి కార్యకర్తలు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనుల పరిశీలన

గద్వాల అర్బన్, అక్టోబర్ 3: త్వరలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను పూర్తి చేసి వర్థక వ్యాపారులకు అందుబాటులోకి తీసుకొచ్చేలా అన్నిఏర్పాట్లు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని గంజ్ పక్కన నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను వర్థక వ్యాపారులతో పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరలో డిప్పు పద్ధతిన షాపులను కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. వర్తక వ్యాపారులు సంబంధించిన అన్ని రకాల వ్యాపారాలు ఈ ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో నిర్మించినట్లు పేర్కొన్నారు. అన్ని వ్యాపారాలు ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా గద్వాల అభివృద్ధి చెందలేదని, కనీసం ఆలోచన కూడా చేయకుండా వారి స్వార్థం కోసం, అధికారం కోసం పాకులడారు తప్పా అభివృద్ధికి పాటు పడలేదని వివరించారు. అనంతరం ఫ్యారడైజ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో ఆత్మీయ సమ్మేళానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేశవ్, వైస్ చైర్మన్ బాబర్, నాయకులు నాగిరెడ్డి, నరహరిగౌడ్, గోవిందు తదితరులు ఉన్నారు.

## చెడువ్యసనాలకుగురికావొద్దు

◆ భరోసా కోఆర్డినేటర్ శివాని



అవగాహన కల్పిస్తున్న భరోసా సెంటర్ నిర్వాహకులు

గద్వాల అర్బన్, అక్టోబర్ 3: విద్యార్థులు చదువుకునే సమయంలో చెడు వ్యసనాలకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని భరోసా కో–ఆర్డినేటర్ శివాని పేర్కొన్నారు. ఎస్పీ సృజన ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని శారద హైస్కూల్ విద్యార్థులకు భరోసా సెంటర్ అందిస్తున్న సేవలకు సంబంధించి పలు విషయాలను అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గుడ్ టచ్, బ్యాడ్ చట్, చదువు ప్రాముఖ్యత, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, మూఢనమ్మకాలు, అత్యవసర సమయంలో వినియోగించుకోవాల్సిన నెంబర్లు, మహిళలకు సంబంధించి అత్యవసర నెంబర్లు అన్ని విషయాలను వివరించారు. విద్యార్థులు తల్లిదండ్రులు సూచించిన మేరకు నడుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భరోసా సెంటర్ నిర్వాహకులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## నేటి నుంచి బతుకమ్మ చీరల పంపిణీ

అయిజ, అక్టోబర్ 3: తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి యేటా చీరలను పంపిణీ చేస్తున్నది. ఇందులో భాగంగా బుధవారం నుంచి మున్సిపాలిటీతో పాటు మండలంలోని గ్రామాల మహిళలకు సర్కారు దసరా కానుక బతుకమ్మ చీరలను పంపిణీ చేయనున్నారు. మున్సిపాలిటీ పరిధిలో 10,519 మండలంలోని 28 పంచాయతీలకు 21,373 బతుకమ్మ చీరలను ప్రభుత్వం సరఫరా చేసింది. 18 ఏళ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు బతుకమ్మ చీరను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. రేషన్ డీలర్లు, మహిళా సంఘాలు, మెప్మా, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో చీరెల పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశారు. అయిజ పట్టణం, మండలానికి సంబంధించిన చీరెలను పంచాయతీ కార్యదర్శులు, డీలర్లకు సరఫరా చేస్తున్నట్లు ఎంపీడీవో సాయిప్రకాశ్ తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులతో బతుకమ్మ చీరెలను పంపిణీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మున్సిపాలిటీతో పాటు గ్రామాల డీలర్లకు చీరెలను చేరవేస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఆడబిడ్డకు బతుకమ్మ చీరెను అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు.

## బతుకమ్మ చీరల పంపిణీపై నేడు సమావేశం

అలంపూర్, అక్టోబర్ 3: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆడబిడ్డలకు దసరా కానుకగా పంపిణీ చేసే బతుకమ్మ చీరల పంపిణీపై బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో కమిటీ సభ్యులకు సమావేశం ఏర్పాటు చేసినట్లు సూపరింటెండెంట్ రాజు తెలిపారు. మండలంలో మొత్తం 14 గ్రామ పంచాయతీలకుగానూ 18ఏండ్ల వయస్సు పైబడిన ఆడబిడ్డలకు సుమారుగా 7,599 మందికి చీరలు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. బుధవారం నిర్వహించే సమావేశానికి డీలర్లు, పంచాయతీ కార్యదర్శులు, మహిళా సంఘాల కోఆర్డినేటర్లు, విలేజ్ కోఆర్డినేటర్‌లు తదితరులు హాజరు కావాలని కోరారు. మండలంలోని ఆయా గ్రామాల్లో డీలర్ల ద్వారా మహిళలకు చీరెల పంపిణీ ఉంటుందన్నారు.

## మురుగు సమస్య పరిష్కారానికి సహకరించాలి



కాలనీ వాసులతో మాట్లాడుతున్న చైర్ పర్సన్ మనోరమ

అలంపూర్, అక్టోబర్ 3: పట్టణంలోని ఆక్బర్ పేట కాలనీలో కొంతకాలంగా కాలనీ వాసులు మురుగు నీటి సమస్యతో ఇబ్బందులెదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ అక్కడికి చేరుకుని సమస్యపై ఆరా తీశారు. ఇండ్ల నుంచి వెలువడిన మురుగు, వర్షపు నీటిని సమీపంలోని కందకంలోకి తరలించి సమస్యను పరిష్కరించుకుందామని వివరించారు. కాలనీవాసులు సహకరిస్తే తాత్కాలికంగా సిమెంట్ పైపులు వేసి నీటిని కందకంలోకి మల్లిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిబ్బంది రామాంజనేయులు, సామెలు,శేఖర్,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## తాసీల్దార్, ఎంపీడీవోకు ఫిర్యాదు

మానవపాడు, అక్టోబర్ 3: మండలంలోని మద్దూరుకు చెందిన 300మంది మంగళవారం తాసీల్దార్, ఎంపీడీవోకు వినపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మీదేవి మాట్లాడుతూ.. 2009లో వచ్చిన వరదల్లో గ్రామం పోవడంతో అప్పటి ప్రభుత్వం 30ఎకరాల భూమిని కొనుగోలు చేసింది. గ్రామంలో ఐక్యత లేక పంపిణీ జరగలేదు. 14ఏండ్ల తర్వాత పంపిణీ చేసేందుకు లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు గ్రామసభ నిర్వహించేందుకు అడ్డుకుంటున్నారు. దీంతో పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఇండ్ల పట్టాలు పంపిణీ చేయకుండా అడ్డుకుంటున్నాడని సర్పంచ్ లక్ష్మీదేవి నిరాధారమైన ఆరోపణలు చేయడం మంచిది కాదని, వాస్తవాలు నిరూపించాలని ఎంపీపీ అశోక్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎంపీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.

# స్వరాష్ట్రంలో ఇంటింటికీ సంక్షేమ ఫలాలు

◆ ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్‌రెడ్డి..

◆ కొండపల్లిలో ఇంటింటి కృష్ణన్న ప్రచార కార్యక్రమం

గద్వాల రూరల్, అక్టోబర్ 3: సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రంలో ఇంటింటికీ సంక్షేమ ఫలాలతోపాటు మిషన్ భగీరథ ద్వారా సురక్షితమైన తాగునీరు అందుతున్నదని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొండపల్లి గ్రామంలో ఇంటింటికీ కృష్ణన్న ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామస్తులు శాలువా, పూలబోకేతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం రామాలయంలో స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సాకేత్‌రెడ్డి గ్రామస్తులతో మాట్లాడుతూ.. పోరాడి సాధించుక్ను స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ సారథ్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మండల ప్రజాప్రతినిధుల సహకారంతో అన్నివిధాలుగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు ఏనాడు ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. రైతులకు రైతుబంధు, ఉచిత కరెంటు, రైతుబీమా, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా ఎలాంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా లబ్ధిదారులకు అందుతున్నాయన్నారు. పల్లెప్రగతి కార్యక్రమంలో గ్రామాలు అన్నివిధాలుగా అభివృద్ధి చెందాయన్నారు. పల్లెప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, రైతువేదికలు, సెగ్రిగేషన్ షెడ్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కొంతమంది వివిధ వేషాలతో మాయమాటలు చెప్పడానికి కులాల, మతాల మధ్య చిచ్చులు పెట్టడానికి గ్రామాల్లోకి వస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండి వారికి తగిన సమాధానం చెప్పాలన్నారు. మరోసారి నియోజకవర్గ ప్రజలందరూ సీఎం కేసీఆర్, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, ఎంపీపీ ప్రతాప్‌గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాముడు, సర్పంచ్ మహేశ్వరమ్మ, ఎంపీటీసీ రాములమ్మ, బీఆర్ఎస్ నాయకులు రమేశ్‌నాయుడు, సత్యనారాయణ, గోపాల్, గోపిరెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మహిళ కు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయిసాకేత్‌రెడ్డి


NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

JAYAPRAKASH NARAYAN COLLEGE OF ENGINEERING
Affiliated to JNTUH, Approved by AICTE& Govt. of Telangana.
Dharmapur, Mahabubnagar-509 001
(Non-Minority) web : www.jpnce.ac.in
CATEGORY 'B' NOTIFICATION FOR M.TECH ADMISSIONS FOR 2023-24
Course – M.Tech (DSCE)
Intake – 18 | Seats - 05
The last date for submission Applications is Date: 06-10-2023. Admissions will be made as per the guidelines of Telangana State Council of Higher Education. Tuition Fee for Rs. 57,000/-.
Contact : 8886680025/12
Date : 03.10.2023 Sd/- PRINCIPAL

WANTED
★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

CHANGE OF NAME
★ I, ABDUL HAFEEZ KHAN, S/o: GULAM RASOOL KHAN, Passport No : X 8410142, R/o: 24-134, Fazal Banda, Badepally, Jadcherla, Mahabub Nagar - 509301, Changed my name as MOHAMMED ABDUL HAFEEZ KHAN
NT-MBNR

To Book your Classified 4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line 50/- Only
For Advertisement Enquiry Please Contact...
9182777641
9182777654
9182777794